**ఈవారం కథ**

# నాలుగు కాళ్ళన్యాయం

— సాక్షి

"మూతి మీద మీసం వున్న ప్రతివాడు మొగోడు కాదు. నల్లకోటు తొడుక్కుని బెంచీ మీద కూర్చున్న ప్రతివాడు న్యాయ మూర్తి కాదు.

చట్టాన్ని అమలుపర్చడమంటే సత్యాన్ని నిలిపినట్లు కాదు. కోర్టు గుమ్మం ముందు జెండాకర్రలా తుపాకీ పాతి దాని మీద పోలీస్ టోపీ పెట్టడాన్నే చట్టం అమలుపర్చడమంటేనన్న నిజం ఈ కోర్టువాళ్లు తెలుసుకోవాలి.

నల్లకోటు వేసుకున్నంత మాత్రాన ప్రతివాడికి చట్టం బోధపడినట్టు కాదు. పోలీసోడి పవర్ అంటే ఎరిగిన వాడికే చట్టం తెలిసినట్టు.. అందుచేత ఒరేయి నిన్న కాక మొన్న ఉద్యోగంలో చేరి తెగ సీల్గుతున్న ఓరి మెజిస్ట్రేటూ, ఆ బెంచీ మీద కూర్చున్న నిన్ను చూస్తే నాకేటనిపిస్తుందంటే?...

చచ్చేవరకూ అంపశయ్య మీద పడివున్న భీష్ముడు దుర్యోధనుడిదే న్యాయం అని చెప్పడానికి – ఉన్నట్టు నువు పోలీసోడిదే న్యాయం అని చెప్పాలి. అందుకే నిన్ను ఆ కుర్చీ మీద కూర్చోబెట్టింది.

అన్నట్టోరేయి! పోలీసోడు లేకపోతే కోర్టుల్లేవు. పోలీసోడు కేసులు పెడితేనే కోర్టుల్లో కేసులు, పార్టీలూ... ఆళని దండుకు తింటానికీ ప్లీడర్లూ వుంటారు. ఈ చీకటి గదుల్నీ, పాత కాయితాల్నీ, నల్లకోట్లనీ, గబ్బిలాల్నీ చూసి, ఏ ఊడదీ మీ కేసి కన్నెత్తి చూడదు.

ఊళ్లో ఎక్కడా లేని గబ్బిలాలు ఇక్కడికే ఒచ్చి, ఇక్కడ చెట్లని పట్టుకొని వేళ్ళాడటానికి కారణం ఏమిటంటే... వాటికీ, మీకూ పెద్ద తేడా లేకపోవడమే... అవి పగటి పూట చూడలేవు. మీరు కళ్లుండి కూడా గుడ్డివాళ్లలా వుండిపోతారు. అవి నల్లగా వుండి గౌను వేసుకొన్నట్లుంటాయి. మీరు కూడా నల్లకోట్లూ, గౌన్లూ వేసుకొన్నప్పుడు బలిసిన గబ్బిలాల్లా కనిపిస్తారు. నేను కావాలనుకొంటే ఏలం... నో తీసుకొచ్చి అది నీ పెళ్ళాం అని నీ చేతనే ఒప్పించగలను. నా తడాకా చూసుకోమని మనసులో పదే పదే అనుకొన్నాడు ఇన్‌స్పెక్టర్ జ్ఞాన సూర్యం.




అతను కాకీ గుడ్డలేసుకొన్నప్పటి నుంచీ ఇప్పటి వరకూ ఎవరూ అతన్నొక్క మాట అనడానికి సాహసించలేదు. ఆ పొద్దున్నే కర్రి కొమరయ్యని తీసుకొచ్చి కోర్టులో నిలబెడితే, ఆడు మెజిస్ట్రేటుని చూడగానే, ఆడి అమ్మనో, అబ్బనో చూసినట్టు వలవల ఏడుస్తూ ఏడుస్తూ ముందుకురికి "బాబూ నా మాట వినండి..." అంటూ వాడు ఏదో చెప్పకోబోగా అన్నీ వెనక్కి ఈడ్చేసి వీణ్ణొదిలేస్తే మిమ్మల్ని కరిచేస్తాడని చెప్పినా మెజిస్ట్రేట్‌గాడు పట్టించుకోకుండా "అతను ఏదో చెప్పకోవాలనుకొంటున్నాడు ... అతన్ని వదిలేయి" అని ఆజ్ఞాపించాడు. ఆడి చేతుల్కి బేడీలు వేసాం కానీ, మాట్లాడనీకుండా అడ్డెట్టలేదు కదా... ఈ మెజిస్ట్రేటుగాడికి ఆ మాత్రం తెలవదా? తెలిసినా మాట్లాడుతున్నాడంటే వాడికి పోలీసోడంటే ఏటో తెలవదని అర్థమైపోతోందని అనుకొన్నాడు.

"నన్నెంత కాలం క్రితం పట్టుకొన్నారో మర్చిపోయాన్నేను... ఇవాల్టిరోజేమిటో, వారమేమిటో, ఇవ్వాళ మనం ఏ నెల్లో, ఏ సంవత్సరంలో వున్నామో తెలియదు! ఇప్పుడు నా పెళ్లాం బిడ్డలు నన్ను చూసినా గుర్తుపట్టలేరు బాబూ... ఎవరో ఆడుక్కు తినేవాడు వచ్చేడేమోనని ఈసడించుకొంటారు. నాకు పగలు రాత్రీ లేకుండా చేశారు బాబూ వీళ్లు. నేను చెయ్యని పాపాన్ని బలవంతంగా నన్ను తిట్టీ కొట్టీ, తిండి పెట్టకా చిత్రహింసలు పెట్టి ఒప్పించాలని చూశారు. నేను భూమ్మీద వున్నానంటే నమ్మలేకపోతున్నాను. నా ఒంటి మీద పోలీసోడి చెయ్యి పడ్డ రోజే నేను చచ్చిపోయాను... యింతకూ తమరు ఎవరు బాబూ? నన్ను యింకా ఏటి సేయడానికి వీళ్లు మీ ముందుంచారో నాకు బోధపడ్డంలేదు. ఈ పోలీసోళ్లు యములాళ్ళైతే తమరు యమధర్మరాజుగా వీళ్లు విధించిన శిక్షకంటే పెద్ద శిక్ష విధించలేరు. అందుచేత విచారణ పేరిట నన్ను కోర్టు చుట్టూ

31-3-95 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

తిప్పకుండా ఆళ్ళు నే. చేశానంటూన్న నేరమేమిటో నేను ఒప్పకొన్నాననుకొని శిక్ష వేసెయ్యండి బాబూ" అని బతిమాలాడు.

"ఇది నాటకం... ఆడి మాట నమ్మకండి. కనికరించి కన్నీళ్ళు పెడితే కళ్ళు పీక్కుని అమ్ముకుంటాడు. ఆ సంగతి మీరు కళ్ళు లేనందువల్ల ప్రత్యక్షంగా చూడలేదు కనుక సాచ్చికం లేనందుకు కేసు కొట్టెయ్యమంటాడు" అని ఇన్‌స్పెక్టర్ చెప్పినా మెజిస్ట్రేటు వినలేదు. పైపెచ్చు "నువ్వు మధ్యలో జోక్యం చేసుకొన్నావంటే, ముద్దాయిని అక్రమంగా నిర్బంధించినందుకు శిక్షించాల్సి వుంటుంది" అని హెచ్చరించాడు. అక్కడికి ఊరుకోకుండా కర్రినంజ కొడుకుని జామీన్ లేకుండా బెయిల్ మీద విడిచిపెట్టాడు.




ఆ తరువాత "ఏటి తప్ప చేశాం అని అడుగుతారా? పోలీసోడికి కంటపడ్డమే మీరు చేసిన తప్పరా! పోలీసోడి ముందు నోరు తెరవడం ఇప్పడుమీరు చేసిన నేరం" అంటూ మరొకసారి కొట్టాడు వాళ్ళని. ఆ తరువాత వాళ్ళంతా అతని కాళ్ళావేళ్ళాపడి బతిమాలి, చెయ్యని తప్పలు చేశాం అని ఒప్పకొని, ఇంకోసారి అలా చేయమని హామీ ఇచ్చిన తరువాత కానీ వాళ్ళని వదల్లేదతను. ఇప్పడా మెజిస్ట్రేట్ ఎలాటోడైనా పోలీసోడే టైనా చేస్తే ముందుగా అడ్డుకోలేడని జనానికి తెలిసిపోతుంది అనుకొని నిట్టూర్చాడు. ఊరందరికీ బుద్ధి చెప్పడం ఒక ఎత్తూ, ఈ మెజిస్ట్రేట్‌గాడికి గుణపాఠం చెప్పడం మరో ఎత్తు. ఆ పని ఎలా చెయ్యాలా అని టీలూ, కాఫీలూ తాగుతూ, సిగరెట్ మీద సిగరెట్ కాలుస్తూ ఆలోచించాడు జ్ఞానసూర్యం.

– దొంగ నా కొడుకులందర్నీ దేశం మీదకి వదిలేస్తే పోలీసోళ్లు గాజుల్తొడుక్కొని ఇంట్లో కూర్చోవాలి. లేకపోతే జైళ్ళకి భారతదేశం అని పేరు పెట్టి, అందలి దొంగల బదులు పోలీసుల్ని, రాజకీయ నాయకుల్ని, ప్లీడర్లనీ, జడ్జీల్ని వుంచాలి... నిన్ను వదిలేస్తే లాభం లేదురా... నీ చేత ఎలాగైనా సరే పోలీసులు చెప్పిందే రూల్ అని ఒప్పించాలి. దేశ రక్షణ నిమిత్తమై నేను ఈ పని చేయక తప్పదు, అనుకొని మొహానికొక్క చిర్నవ్వు పులుముకొని మెజిస్ట్రేట్‌కి సెల్యూట్ చేసి బయటికి వచ్చేశాడు ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యం.

ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యం అంటే ఆ ఇలాక అంతా హడల్. అతను ఆరడుగుల పొడవూ, నాలుగడుగుల వెడల్పూ వుంటాడు. ప్యాంటు కుట్టడానికి అతని పొట్టని కుట్టాల్సి వస్తే టైలర్ దగ్గరున్న టేప్ సరిపోదనిపిస్తుంది చూడగానే. అతనికి భారీ మీసాలున్నాయి. ఆ మీసాల్నెప్పడూ చూసుకొని గర్వపడుతున్నట్టుంటాడు. పోలీసోడెప్పడు తల వంచుకోకూడదు. గుండెలు తీసిన బంటులా వుండాలి అని అతను విశ్వసిస్తాడు. అందుచేత అతను కోర్టునించి బయటికి వచ్చి జీప్ ఎక్కిన తరువాత రోడ్డు మీద అడ్డమొచ్చిన గేదెలు మొదలుకొని, కనిపించిన వాళ్లందర్నీ చావకొట్టాడు. ఎందుకు కొట్టాడా అని ఆశ్చర్యపోయినవాళ్ళని అరెస్ట్ చేసి జీప్ ఎక్కించాడు.

"ఏటి బాబూ, మేం చేసిన తప్ప" ఆశ్చర్యపోయిన వాళ్ళు అమాయకంగా అడిగితే, "అదే ఆదేరా! మీరు చేసిన పాపం. పోలీసోడంటే ఏంటో తెలుసుకోకపోవడమేరా మీరు చేసిన పాపం" అని చెప్పాడు.

కోర్టువారిక్కావలసిందేమిటీ? సాక్ష్యం. సాక్షి ఏది చెబితే అది కోర్టువారు నమ్మితీరాల్సిందే. ఆ సాక్ష్యాల్ని ప్రవేశపెట్టే పూచీ పోలీసోళ్ళది. అంటే పోలీసోడు ప్రవేశపెట్టిన సాక్షి కోర్టు హాల్లో వున్న గాంధీగారి ఫోటోని చూపించి, ఇది గాంధీగారి ఫోటో కాదు. గాడ్సేదని సాక్ష్యం చెబితే, అది కాదనడానికి అవతలివైపు బలమైన ఆధారం లేకపోతే కోర్టువారు చచ్చినట్టు నమ్మితీరాల్సిందే. విచారణకి గాంధీగారు దొరక్కపోతే ఆయన ఫోటో కింద పూజ్య బాపూజీకి బదులు వాంటెడ్ గాడ్సె ఎలియాస్ గాంధీజీ అని రాయిస్తారు. అందుచేత పోలీసోడు అంటే ఏంటో తెలియజెయ్యాలంటే ఆళ్ళు ఎరిగిన సత్యాలన్నీ అసత్యాలని ఆళ్లచేతే ఒప్పించాలి" అనుకొన్నాడు జ్ఞానసూర్యం.

ఆ మర్నాడు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం పోలీసులకి విస్తృత అధికారాలు వుండాల్సిన అవసరముందనీ, శాంతిభద్రతలను రక్షించడానికి నూటానలభై నాలుగో సెక్షన్ ప్రకటించవలసిందనీ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌ని అభ్యర్థించాడు.

పోలీసోడు కనిపించి సెల్యూట్ చేస్తే సంతోషించి, ఆ వెనకే ఇంటికి వెళ్ళి పెళ్ళాం పిల్లలకి తానెంత గొప్పవాడో చెప్పి తన ఉద్యోగాన్ని, తన హోదానీ ఎంత గౌరవిస్తారో చెప్పి, ఊరందరి మీదా తనకి అధికారం వుందనీ, చిటికేస్తే తన కోసం పోలీసులు ఏమైనా చేస్తారనీ మురిసిపోయే ఆ మెజిస్ట్రేట్ తన అధికారాన్ని ప్రదర్శించడానికి నూటనలభై నాలుగో సెక్షన్ ప్రకటించాడు.

## మూమ సాయం

అర్ధరాత్రి ప్రేయసిని లేవదీసుకు పోవడానికి వాళ్ళింటికి వెళ్ళాడు ప్రేమారావు. రహస్యంగా ఆమె గదిలో ప్రవేశించి–

"ఓ.కె. అన్నీ సర్దేసుకున్నావా! ఇక ఆలస్యం లేదుగా!" గుసగుసగా అన్నాడు.

"ఆ రెడీ సర్దుకోవడంలో మా నాన్న హెల్ప్ చెయ్యకపోతే నిజంగానే ఆలస్యం అయ్యేది" చెప్పింది ప్రేయసి. –బద్దిగం

## మీకు తెలుసా?

•జూహీచావ్లా వయసు ముప్పై సంవత్సరాలు.

•సుభాష్ ఘాయ్‌కు బొంబాయి సమీపంలోని మిద్ ఐలండ్స్‌లో ఉన్న బంగళా ముందు భాగంలోని లాన్‌లో గడ్డి ఆకాశం నుంచి చూస్తే ఇంగ్లీషు పొడి అక్షరాలు 'ఎస్.జి.' ఆకారంలో ఆయన పేరును గుర్తు చేస్తూ వుంటాయి.





•ప్రభును పెళ్ళాడక ముందు 'చంటి' తమిళ మాతృక టైములో పది లక్షలు వున్న కుష్బూ పారితోషికం ఇప్పడు పెళ్ళయ్యాక మూడు లక్షలకు దిగజారిపోయిందిట పాపం! – శివ సూర్య

మెజిస్ట్రేట్ నుంచి ఆర్డర్ తీసుకొన్న వెంటనే ఊళ్లో సభలూ సమావేశాలూ నిషేధించారు. నలుగుర్రైదుగురు జనం గుమిగూడరాదనీ, ఎవరూ ఆయుధాలు ధరించకూడదనీ, ఆయుధములనగా కర్రా, కత్తీ, తుపాకీ, రాయీ రప్పా, బాంబులు మాత్రమే కాదు ఆయుధములు ధరించే చేతులూ, కాళ్ళూ కూడానని ప్రకటించాడు" ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యం.

అది వినగానే ఊళ్ళో వున్న అందరికీ గుండెల్లో రైళ్ళు పరిగెట్టాయి. ఉన్నప ళంగా చేతులూ కాళ్ళు లేకుండా తిరగడం ఎలాగో వాళ్ళకి అర్థంక అదేమైనా చొక్కాలాగూలా కావాలనుకొన్నప్పుడు వేసుకు తిరగడానికి, వద్దను కొన్నప్పుడు వదిలెయ్యడానికి అని గొణుక్కున్నారు. చేతులూ కాళ్ళు లేకుండా తిరగడమంటే ఎలాగో చెప్పమని ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యాన్ని వేడుకొన్నారు.

కాళ్లూ చేతులూ లేకుండా నడవడమంటే పాకుతూ తిరగడమని సెలవిచ్చాడు జ్ఞానసూర్యం.

అప్పటినించి పెద్దా చిన్నా అన్న తారతమ్యం లేకుండా అంతా పాకడం మొదలుపెట్టారు.

పోలీసులు మనుషుల్లానూ, మనుషులు మృగాల్లానూ కనిపిస్తున్నందున సంతోషించేడు ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యం. తన కింద పని చేస్తున్న పోలీసులందర్నీ పిలిచి "రొమ్ము విర్చుకొని నిలువునా నడుస్తున్న గాడిద కొడుకెవరైనా కనిపిస్తే ఈడ్చుకురండీ" అని ఆజ్ఞాపించేడు.

సబ్ ఇన్‌స్పెక్టర్ సూర్యారావు హెడ్డు గోవిందరెడ్డి ఎందుచేతో సందేహించారు. "ఏటి ఆలోచిస్తున్నారు" అని చికాగ్గా అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"మేం నడిచెళ్ళాలా పాకులాడుకుంటూ వెళ్ళాలాననీ..." అని నసిగాడు సూర్యారావు.

"ఈ మాత్రం గ్రహించలేనివాడికి పోలీస్ ఉద్యోగం అనవసరం... ముందా టోపీ తీసి కింద పెట్టి ఇంటికెళ్ళిపో" అని కోప్పడ్డాడు జ్ఞానసూర్యం... "చిత్తం" అన్నాడు హెడ్డు. సబ్ ఇన్‌స్పెక్టర్ సూర్యారావుకు ఒళ్ళు మండిపోయింది. హెడ్డుకేసి కొరకొరా చూశాడు. అది గ్రహించిన వాళ్ళా హెడ్డు గోవిందరెడ్డి మరో సారి "చిత్తం" అని "తమవంటి అనుభవజ్ఞులనించి మేం బోలెడు విషయాలు తెలుసుకోవాల్సి వుంది. మీరు ఏది చెబితే అది చేయడానికి మేం సిద్ధంగా వున్నామండి" అని విన్నవించుకొన్నాడు. అతను పెద్ద పోలీసోడి సమక్షంలో ఎలా నడుచుకోవాలో ఎరిగినవాడు కాబట్టి పెద్దగా అనుభవంలేని వాడైనా, అవుటాఫ్ టర్న్‌లో ప్రమోషన్ సంపాదించుకొని హెడ్‌కానిస్టేబులయ్యాడు.

"ఈ దేశంలో ఆయుధాలు పట్టుకు తిరిగే అధికారం పోలీసులకే వుంది. అందుచేత పోలీసోడు నోరు బెట్టుకు బతకవచ్చు. చేతులతో ఎవరినైనా చితక బాదవచ్చు. కాళ్ళతో తన్నవచ్చు. ఇంకేటి చెయ్యాలన్నా చేసే అధికారం ఒక్క పోలీసోడికే వుంది. కాబట్టి మీరంతా రొమ్ము విరుచుకొని నడవండి. అలా మీలాగ ఎవరైనా తిరుగుతూ వుంటే పట్టుకురండి అప్పుడు పడదాం వాడి పని..." అని వివరించి చెప్పాడు జ్ఞానసూర్యం.

జ్ఞానసూర్యానికి సెల్యూట్ చేసి ఒక వ్యాన్ నిండా పోలీస్ ఫోర్సుని తీసుకొని బయలుదేరారు సబ్ ఇన్‌స్పెక్టర్ సూర్యారావు, హెడ్డు గోవిందారెడ్డి.

వాళ్ళకి నిలువుగా నడుస్తున్న వాళ్ళెవరూ తారసపడలేదు. అందరూ నేల మీద పాకుతున్నారు. వాళ్ళని చూడగానే అసహ్యం వేసి డోకొచ్చింది సూర్యారావుకి. "ఇంత వెధవ బతుకు బతకడం కంటే చావడం మేలు" అని తనలో తాను గొణుక్కొన్నాడు. ఖాకీ గుడ్డలు తొడుక్కొని పోలీస్ ఉద్యోగంలో చేరడమంటే మగతనాన్ని ధరించి ఆ సంగతి బయటకి తెలపడమే కనిపించిందతనికి "చూడబోతే నిలువుగా నడుస్తూ తిరిగేవాడు మనకొక్కడు కూడా దొరికేట్టు లేదు" అనుకున్నాడతను, దిగులుగా, ఈ పనైపోతే పెందరాళే ఇంటికి వెళ్ళి భార్యతో సిన్మాకెళ్దామని వుందతనికి. హెడ్డు గోవిందారెడ్డి అతని ఆలోచనని పసిగట్టినట్టున్నాడు. కొత్తగా ఉద్యోగంలో చేసిన సూర్యారావుకి, విషయాలన్నీ బోధపర్చడం తన విద్యుక్తధర్మం అనుకొంటాడు హెడ్డు. అందుచేత అడిగినా అడక్కపోయినా అతనికి అన్ని విషయాలు బోధపరుస్తాడు.

"మనం వెదుక్కొంటూ వెడితే మనక్కావల్సిన వాడొక్కడూ దొరకడు. మనకి దొరికిన వీణ్ణి పట్టుకొని వీడే మనక్కావాల్సిన వాడు కావాలి అని చెప్పాడు గోవిందరెడ్డి. అది అన్యాయమనిపించినా, ఊరందరూ పెళ్ళాల పక్కన పడుకొని చలి కాచుకొంటుంటే తనకెందుకు డ్యూటీ చెయ్యాలో అర్థంకాని సూర్యారావు "అదేందో తొందరగా కానివ్వండి" అన్నాడు.

సరిగ్గా అదే సమయానికి స్టేషన్లో రైల్నుదిగి ఇంటికి వెడుతున్న రామారావుకి, ఊళ్ళో జనం పాకుతూ వుండడం చూసి ఆశ్చర్యం వేసింది. పొరపాటున పరలోకంలో రైలు దిగాడేమోనని కంగారుపడ్డాడు. కలేమైనా కంటున్నాడేమోనని సందేహించాడు. ఈ రెండింట్లో ఏది సత్యమో తెలుసుకొందుకు మార్గమేమిటో అని ఆలోచిస్తూ నిలబడిపోయాడు.

'పాక్కొంటూ వెళ్ళు పాక్కొంటూ వెళ్ళు" అని అతనికేసి చూస్తూ గొణిగారు ఒకరిద్దరు. ఎందుకు పాకాలో అర్థంకాలేదతనికి.

రామారావుకి అంతా ఆశ్చర్యంగా వుంది. వింతగా వుంది. విమానంలో ఆకాశయానం చేస్తూ భూమ్మీద చీమల్లా పాకుతున్నట్టు కనిపించే మనుషుల్ని చూస్తున్నట్లుంది.

ఇంతలో పోలీస్ వ్యాన్ వచ్చి అతని దగ్గర ఆగింది. బిలబిల్లాడుతూ దిగిన పోలీసులు అతన్ని చుట్టుముట్టారు.

"ఎందుకురా నిల్చున్నావు" అని అడిగాడు హెడ్డు గోవిందారెడ్డి.

రామారావుకి ముందుగా ఆ వాతావరణం చూడగానే భయం వేసింది. కానీ హెడ్డు అడిగిన ప్రశ్న వినగానే నవ్వొచ్చింది. తెరలుతెరలుగా నవ్వు కడుపులోంచి గుండెల్లోంచి తన్నుకొచ్చింది. పోలీసోడ్ని చూసి నవ్వితే తంటాలేమోనని బలవంతంగా ఆపుకున్నందువల్ల అతని మొహం వికారంగా వాంతి చేసుకొనే వాళ్ళా పెట్టినట్టనిపించి హెడ్డుకి. "అడిగిందానికి సమాధానం చెప్పకుండా ఎద్దు మొహం పెట్టావేమిట్రా గాడిద కొడకా" అని మండిపడ్డాడు.

ట్రైన్‌లో పడుకొని నిద్దరోయినప్పుడు నిద్దట్లోనే చచ్చిపోయి పక్క స్టేషన్లో ఎద్దై పుట్టానేమోనని అందుచేతనే తనకి మనుసులంతా పాకుతున్నట్టు కనిపిస్తున్నారనిపించి కంగారుపడిపోయాడు రామారావు. విషయమేమిటో తెలు

## సుత్తి

సుత్తివేస్తూ మన నెత్తిన సుత్తితో బాదుతూ మనల్ని తీవ్ర వ్యధకు గురి చేయగల సామ్రాట్‌లు మన దేశంలో చాలామంది వున్నారు. కానీ... అమెరికాలో వీరికంటూ ఓ సంఘం వుందన్న విషయం చాలామందికి తెలియదు.

'ప్రొఫెషనల్ టోస్టు మిస్టర్స్ గిల్డు' అన్న పేరుతో ఈ సంఘం నడపబడుతూ ప్రతి ఏటా బహుచక్కని పోటీలు నిర్వహించి... తమ "అరివీరభయంకర మహావీర భీకర భీషణ" సుత్తితో ఎవరయితే నెగ్గుతారో వారికి బహుమతులు కూడా ఇస్తారు.

– గోపిశెట్టి మానస

వచ్చేవారం

ఈ వారం కథ

## అత్తారింటికి దారేదమ్మా!

– రజని

తెలుసుకోవడానికి "తమరు పోలీసులా, యములాళ్లా" అని అడిగాడు.

"నీయమ్మ మొగు... లంజాకొడకా" పోలీసోడ్ని ప్రశ్నించే లెవల్‌కి ఎదిగిపోయావారా నా కొడకా మేం ఎవరమో నీకు స్టేషన్లో చెబుతాం" అంటూ ఉన్మపళంగా అతన్ని ఎత్తి వ్యాన్లో పడేయించాడు హెడ్డు. అలా పట్టుకొన్న రామ్మారావుని కాళ్ళ దగ్గర పడేసి పోలీసులంతా స్టేషన్‌కి వెళ్ళే దార్లో అతన్ని చితకబాదారు. అటు తరువాత అతన్ని తీసుకువెళ్ళి ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యం ముందు హాజరుపర్చారు. ఇలా పోలీసులతనికి ఏం జరిగిందో చెప్పకుండానే రామారావుని చూడగానే మండిపడ్డాడు. ఊళ్ళో వన్ ఫార్టీఫోర్ సెక్షన్ పెట్టాక దాన్ని ధిక్కరించి రొమ్ము విరుచుకు తిరగడానికి నీకెన్ని గుండెల్రా అంటూ మొదలుపెట్టి నోటికొచ్చినట్టు తిట్టాడు. "అది కాదండీ" అంటూ అతను ఏదో చెప్పకోబోగా "నాకే అడ్డు చెబుతావా". అంటూ కొట్టి కొట్టి అలసిపోయి మొహం తుడ్చుకుంటుండగా రామారావు స్పృహతప్పి పడిపోయిన సంగతి గమనించాడు ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యం.

"ఫస్ట్ ఎయిడ్ ఇప్పించి ఈ లంజాకొడుకుని కోర్టులో హాజరుపర్చండి" అని సబ్ ఇన్‌స్పెక్టర్‌ని ఆజ్ఞాపించి "ఊళ్ళో అంతా పాకుతూ తిరిగేలా చూడండి. ఎవరైనా నిలువుగా నడుస్తున్నవాడు కనిపిస్తే నేను మీ మీద చర్య తీసుకోవాల్సి వస్తుంది" అని హెచ్చరించి ఇంటికి వెళ్ళిపోయాడు జ్ఞానసూర్యం.

ఆ రాత్రి పోలీసులు ఊరు మీద పడి కనిపించిన వాళ్ళందరి మీదా లాఠీ ఛార్జి చేశారు. అదేమిటని ఎవరైనా ఆశ్చర్యపోతే "లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేస్తున్నాం. వన్ ఫార్టీఫోర్ సెక్షన్ ఉల్లంఘన జరక్కుండా ముందు జాగ్రత్తగా ఈ పని చేస్తున్నాం" అన్నారు.

తెల్లారేసరికి భయంతో అందరూ లేచి నిల్చుని నడవడం మర్చిపోయారు. ఎక్కడ చూసినా మనుషులు పాకుతూ కనిపిస్తున్నారు. అది చూసి జ్ఞానసూర్యం తెగ సంతోషించాడు. దెబ్బతో పోలీస్ పవర్ అంటే ఏమిటో ఆ మెజిస్ట్రేట్ గాడికొక్కడికే కాదు ఊరందరికీ తెలుస్తుంది, అనుకొని సంతోషించాడు. ఆ తరువాత ఉదయం పదిన్నరకల్లా కేసు రాసి రామారావుని స్వయంగా తీసుకెళ్ళి కోర్టులో హాజరుపర్చాడు.

అప్పుడు కోర్టు జనంతో కిటకిటలాడుతోంది. కోర్టుకొచ్చిన ముద్దాయిలూ, సాక్షులూ సివిల్ కేసుల్లోని పార్టీలూ, నేల మీద పాకుతున్నారు. కోర్టుకొస్తున్నప్పుడు దార్లో మనుషులంతా గోడలూ, కొండలూ ఎక్కుతున్నట్టు పాకుతూ వుండడం చూసి మెజిస్ట్రేట్‌గారు కంగారుపడ్డారు. వికలాంగుల ఊరేగింపేమోనని సర్దుకున్నారు. కోర్టు దగ్గర కనిపించిన వాళ్ళని చూసి ఆందోళన చేస్తున్న వికలాంగుల్ని అరెస్ట్‌చేసి పట్టుకొచ్చినట్టున్నారనుకొన్నారు.

ఆయన అనుకొన్న దాంట్లో నిజం లేదనడానికి ఆట్టేసేపు పట్టలేదు. ఆయన కోర్టు హాల్లోకి అడుగుపెట్టినప్పుడు ఒక్క పోలీసులు తప్ప ఆయనకి ఎవరూ లేచి నిల్చొని నమస్కరించలేదు.

అవసరం వున్నా లేకపోయినా ఒంగి ఒంగి నమస్కరించే ప్లీడర్లకీ, బెంచీ గుమస్తాకి, కోర్టు బంట్రోతుకీ ఏమైందబ్బా అనిపించిందాయనకి అంతా వంగిపోయి వున్నారు.

ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యం లోపలికొచ్చి సెల్యూట్ చేశాడు.

అతను ఆరడుగుల పొడుగున్నాడు. నాలుగడుగుల వెడల్పున్నాడు. అతని మూతి మీద మీసం ఇళ్లకి రంగులేసే బ్రష్‌లా వుంది. కొద్దిసేపు అతనికేసి చూస్తే ఇంకీ లోకంలో పోలీసోడు తప్ప మరెవరూ లేరనిపించేంత ఒడ్డు పొడుగూ వున్నాడతను. "ఏమిటి విషయం" అన్నట్లుగా కళ్ళతోటే ప్రశ్నించేరు మెజిస్ట్రేట్‌గారతన్ని. అతను ఒక్కసారి వెనక్కి చూశాడు. అతని వెనక వున్న ఇద్దరు కానిస్టేబుల్స్ రామారావుని తీసుకొచ్చి కోర్టు హాల్లో ప్రవేశపెట్టారు. నిజానికి రామారావుని తీసుకొచ్చారనడంకంటే ఈడ్చుకొచ్చారనడం సబబుగా వుంటుంది. మెడకి చైన్ వేసి ఈడ్చుకొచ్చారతన్ని. "ఏమైంది, ఇతన్ని పిచ్చికుక్క కర్చిందా" అని అడిగారు మెజిస్ట్రేట్‌గారు.

"కాదండీ పోలీసోడు కరిచాడు" అని చెప్పాడు రామారావు. అతని మెడ మీద చర్మం చీరుకుపోయింది. మోకాళ్ళూ, అరచేతులూ రక్తసిక్తమై వున్నాయి. ఒంటి మీద అక్కడక్కడా రక్తం గడ్డకట్టుకుపోయింది. అది చూడగానే మెజిస్ట్రేట్‌గారికి మతిపోయింది.

పోలీసోడు ఒక రామారావునే కాక ఊళ్ళో ఉన్నందర్నీ కర్చేశాడనిపించింది. తానేమైనా మాట్లాడితే తన్ని కూడా కర్చేస్తాడన్న భయంతో ఏమీ మాట్లాడకుండా ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యం ఇచ్చిన కాయితాలు తీసుకొని చూడ్డం మొదలుపెట్టాడు.

"ముద్దాయి రామారావు ప్రభుత్వ ఆదేశాల్ని ఉల్లంఘిస్తూ నడిరోడ్డు మీద రొమ్ము విరుచుకొని సాయుధంగా దోపిడీలూ, దొమ్మీలూ చేయ యత్నిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొన్నాం. దర్యాప్తులో నిందితుడు నేరం చేసినట్టుగా గౌరవనీయులైన ఇరువురి ------- సమక్షంలో ఒప్పకొని, తనని తాను ఆయుధాలైన చేతులూ, కాళ్ళూ గోళ్ళతో సహితంగా పోలీసువారికి దాఖలు పర్చుకొన్న మీదట అతను ఆయుధ చట్టం కిందన్నూ, భారత శిక్షాస్మృతి కిందన్నూ నేరస్తుడని దర్యాప్తులో తేలింది. అందుచేత గౌరవనీయ న్యాయమూర్తిగార్ని కేసు విచారణ జరిపి నిందితుడ్ని శిక్షించమని ప్రార్థించడమైంది" అని పోలీసువారు సవినయంగా ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.

కాళ్ళూ చేతులూ ఆయుధాలెలా అవుతాయో మేజిస్ట్రేట్‌గారికి అంతుపట్టలేదు. మనిషిగా బతకాలంటే కాళ్ళూ చేతులూ ఉపయోగించాల్సిందే! మనిషి చేతుల్తో పనులు చేయడం మొదలుపెట్టినప్పటినించి జంతువుల్నించి వేరుపడ్డాడు. మనిషికున్న కాళ్ళూ చేతులూ, మృగాలకి మాత్రమే ఆయుధాలుగా కనిపిస్తాయి. మృగాలు ఏలుతున్న దేశంలో మాత్రమే కాళ్ళు చేతులూ ఉపయోగించడం నేరంగా పరిగణిస్తారు. అయినా ఇదంతా మనకెందుకు అనుకొని ఊరుకున్నాడు. "నువ్వు నేరం చేశానని ఒప్పకొంటున్నావా" అని ముద్దాయిని అడిగారు.

"ఒప్పకొంటున్నానండీ. మొదటి తప్ప కింద నన్ను జైలుకి కట్టెయ్యకుండా ఒదిలెయ్యండి" అని వేడుకొన్నాడు రామారావు.

"ఈడ్ని ఒదిలేస్తే అందరికీ మా డిపార్ట్‌మెంట్ లోకువైపోద్ది. అప్పుడు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లంని సాల్వ్‌చేయడం మా వల్ల కాదు. ఈడ్ని కఠినంగా శిక్షిస్తే అందరికీ గుణపాఠంగా వుంటుంది" అని బతిమాలాడు ఇన్‌స్పెక్టర్ జ్ఞానసూర్యం.

ఆర్నెల్లు కఠిన కారాగార శిక్ష విధించారు మెజిస్ట్రేట్‌గారు, ఆ వెంటనే పోలీసులు రామారావుని బయటకి ఈడ్చేశారు.

శిక్ష వినగానే రామారావు 'ఆఖరికి తమరు కూడానా' అన్నట్లు చూసిన జాలి చూపులు ఆయన గుండెల్లో నాటుకుపోయాయి.

సాయంత్రం ఇంటికి బయలుదేరే ముందు బయటకి ఎలా వెళ్ళాలా అన్న సందేహం పట్టుకొందాయనకి.

కాళ్ళు చేతులూ ఉపయోగించడం సాయుధమన్న ఆరోపణని ఒప్పకున్న ముద్దాయికి శిక్ష వేసిన తాను నడిచి ఎలా వెళ్తాడు? వెళ్ళడానికి వీల్లేదు. అనుకొని పాకుతూ చాంబర్నించి బయటకు వచ్చాడాయన. బయట వున్న వాళ్ళంతా పాకుతూ హడావుడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు. కోర్టు ఆవరణలో ఒక గాడిదా, రెండు మూడు గేదెలూ, ఒక దున్నపోతూ, బళ్లకి కట్టిన ఎడ్లూ, రెండు కుక్కలూ వున్నాయి.

| శీలము— సామర్థ్యము | * ఎప్పటికీ కోపాన్ని జయించలేకపోవడం, సరయిన శిక్షణ, భావ సంయమన లేకపోవటాన్ని సూచిస్తుంది. సేకరణ: శ్రీకృష్ణస్వామి |
| --- | --- |